# జుగుప్స



ఆ మర్నాడు దీపావళి. పండగనాడు ఆ వూళ్లోని పార్థసారధిగుళ్ళో పూజార్చనలు చాలావిశేషంగా జరుగుతాయి. గుమ్మంలో నిల్చుని చూస్తే గుళ్ళో జరిగే కోలాహలమంతా చక్కగా కనిపిస్తుంది. గుమ్మంలో నిలబడి, మర్నాడు గుళ్లో జరగబోయే విశేషాలంకారాలకు జరిగే ఏర్పాట్లు చూస్తోంది సరోజ. అపుడే సత్యంకూడా అక్కడికి వచ్చాడు. సత్యాన్ని చూసి ఓచిరునవ్వు విసిరిందిసరోజ. అందుకు ముగ్ధుడయాడుసత్యం. తమను ఎవరూ గమనించటంలేదని చూసిన సత్యం—

"సరోజా! నీతో కొంచెం మాట్లాడాలి! ఒకసారి మేడమీదకి రా" అన్నాడు.

"అందుకేగా మనవాళ్ళు 144 వ సెక్షన్ విధించారు మనమీద"అంది నవ్వుతూసరోజ, మెల్లిగా నే-

సత్యం యింకేమీ మాట్లాడలేదు. లోపలికి వెళ్లిపోయాడు. కొంతసేపయాక సరోజ కూడా లోపలికి వెళ్లిపోయింది.

సత్యం మద్రాసు వైద్యకళాశాలలో యం. బి. బి. యస్. చదువుతున్నాడు. సరోజ సత్యానికి మేనత్తకూతురు. అతని చదువు పూర్తయాక సరోజకు, సత్యానికి వివాహంచేయటానికి నిశ్చయించారు. వాళ్ల పెద్దలు. ఇద్దరూ మేనత్త మేనమామ బిడ్డలే అయినప్పటికి వివాహమయేవరకు ఒకళ్లతో ఒకళ్ళు మాట్లాడుకోకూడదని కట్టడి చేశారు వాళ్ళు.

సరోజ వెనకటిరోజులను జ్ఞాపకానికి తెచ్చుకొంది. ఒకరోజున—

తన మేనమామ కుటుంబమంతా వారింటికి వచ్చింది. భోజనానంతరము అందరూ హాలులో కూర్చొని లోకాభిరామాయణం మాట్లాడుతూన్న సందర్భంలో—

'అమ్మాయికి ఏదైనా మంచి సంబంధం చూడరా!' అంది సరోజతల్లి తన అన్నగారితో—

'ఓ దానికేం! ఏమే ఎల్లాంటి మొగుడు కావాలి నీకు' అన్నాడు మావయ్య నన్ను వెళాకోళంగా. సరోజ చాలా పెంకిపిల్ల అన్నపేరు యిదివరకే సంపాదించుకొంది. తనను ఉడికించి ఏడిపించటం వాళ్ల మావయ్యకొకవిధమైన ఆనందము—

"అందమైన ముఖము...చక్రాల్లాంటికళ్లూ ... తెలివైన వాడూ ...విద్యావంతుడూ... యీ మాత్రం తెలీదా మావయ్యా. అందరు ఆడవాళ్లు కోరేది అటువంటి వాళ్లనేగా..." తడీమని సమాధానమిచ్చింది సరోజ.

"ఊ...తర్వాత..."

"తర్వాతా ... నాబొంద... ...' అందికోపంగా. అందరూ గొల్లున నవ్వారు—

'నువ్వుచెప్పిన లక్షణా లన్నీ ఒకడిదగ్గ రున్నాయిలే ...కాని ......' అంటూ ఆగిపోయాడు.

'ఎవరది' అంది అమ్మ.

'ఇంకెవరు! నీ మేనల్లుడే. వాడికి యింకారెండేళ్లుచదువుంది. నాదగ్గర డబ్బులేదు. అప్పుగా మీదగర పుచ్చుకొందామనివచ్చాను అసలు" అంటూ, తేల్చాడు అసలు సంగతి— ఎక్కడో ఆరంభించి — సరోజకు సత్యానికి వివాహం జరిగితే అంతకంటే కావలసింది ఆ రెండు కుటుంబాలకు మరొకటిలేదు. కాని యిన్నాళ్లు ఎవరు ఎవర్ని ముందు అడగాలో అర్థంకాక ఆ ప్రస్తావనే రాలేదు. సరోజ సత్యాన్ని క్రీగంట చూసింది—అంతవరకు తనని అసలు చూడనట్లు. అందుకు తగిన సమాధానమే యిచ్చాడు సత్యం...

'అప్పూ లేదు గిప్పూ లేదు ... యిద్దరూ యిష్టపడితే యీ రెండేళ్ల ఖర్చు నేనే భరిస్తాను'... అన్నారు నాన్న.

ఆయన చెప్పిందానికి ఉభయపక్షాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. సిగ్గు తన్నావరించటంవల్ల లోపలికి వెళ్లిపోయింది సరోజ. అపుడే చెప్పారు—పెళ్లియేవరకూ యిద్దరూ ఒకరితో ఒకరు మాట్లాడుకోవటానికి కూడా వీల్లేదన్నారు. అందుకు యిద్దరూ ఒప్పుకొన్నారు. ఇదంతా జరిగి సంవత్సరన్నర పైగా అయింది—

"యింకా ఆర్నెల్లేనా పూర్తిగా లేదు గడువు. అప్పుడే తొందరొచ్చేసింది. యీ మగాళ్లంతా యింతే. ఒంటరిగా ఆడది కనిపిస్తే చాలు-కొంచెం మాట్లాడాలి. వస్తావా- అనేస్తారు. మాట్లాడాలిట-మాట్లాడాలి. యిప్పుడు యీయనగారికి ఏం కొంప మునిగిందో!"—

చివరకు సత్యం దగ్గరకు వెళ్లటానికి లేచింది. మేడమీదకు వెళ్ళింది. తన గదిలోకి వెళ్లటానికి ధైర్యం చాలలేదు. తన గదికి ఎదురుగా వున్న హాలులో లైటు "ఆన్" చేసింది. లైటు వేసింది ఎవరా అని హాలులోకి వచ్చాడు సత్యం.

సరోజ!

'సరోజా! నీతో ఒక ముఖ్య విషయం చెప్పాలి!'



హైదరాబాదు, ఈవెనింగ్ కాలేజీ తెలుగు సారస్వతసమితి వార్షికోత్సవంలో (మార్చి 1) శివపార్వతీ నృత్యం చేసిన ప్రభావతి, కస్తూరి.

## ★ జుగుప్స ★

'అందుకేకదూ వచ్చాను' చిఱుకోపాన్ని ప్రదర్శిస్తూ—

'నువ్వు యివాళ మన పక్కింటాయనతో మాట్లాడటం చూశాను నేను.'

'ఓహో'

'ఎవరాయన?'

'మా కాలేజీ లెక్చరర్.'

'ఇంక నువ్వు పరాయిమగాళ్ళతో అల్లా మాట్లాడకూడదు.'

'వాట్!' అంది ఆశ్చర్యంగా.

'అవును. నువ్వు పరాయిమగాళ్ళతో అంత విచ్చలవిడిగా మాట్లాడకూడదు. నేను చాలాసార్లు చూశాను. నీకు తెలియదు. అది మంచిదికాదు.'

'ఎందుకు మంచిదికాదు'

'నీ మంచికి—మన దాంపత్యానికి'

'మన దాంపత్యానికా! భలే!'

'సరోజా! నీకు యింకా ప్రపంచానుభవం కలగలేదు. నువ్వు వయస్సులో వున్నదానివి. అంతేకాకుండా మగవాళ్ళ కళాశాలలో చేర్పించారు మీ నాన్న. నువ్వు యికనుంచైనా జాగ్రత్తగా మసలటం నేర్చుకో!"

'బాగుంది!...ఒక్కమాటలో చెప్పాలంటే నామీద మీకు నమ్మకంలేదు అసలు. అసలు మీతో మాట్లాడకూడదని అమ్మా నాన్నా చెప్పినపుడు, వాళ్ళకీ తెలియకుండా యిల్లా వచ్చానే మీరు పిల్చినంత మాత్రాన. నా మీద మీకు నమ్మకం ఎల్లా వుంటుంది?" అని కోపంగా అనేసి వెళ్ళిపోబోయింది. దారికడ్డంగా నిలబడ్డాడు సత్యం—

'కోపగించుకోకు సరోజా! నువ్వు నాతో మాట్లాడటానికి రావటంలో తప్పేమి లేదు. రేపు నీ సుఖదుఃఖాల్లో భాగం పంచుకొని నీ జీవిత సౌఖ్యాన్ని చూడవలసిన బాధ్యత నాకు లేదా? నాతో నువ్వు మాట్లాడచ్చు. కాని పరాయి మగాళ్ళతో అంత విచ్చలవిడిగా మాట్లాడటం మంచిదికాదు. నేను చెప్పగలిగినది యింతే' అన్నాడు సత్యం అతని స్వరంలో గంభీరత, అధికారంకూడా వుంది.

"నేను వెళ్ళాలి! నాకు దారి వదలండి— మీ మనస్సు ఒక స్థితిలో లేదు. కాని ఒకటి మాత్రం చెప్పదలచుకొన్నాను. ఈ విధంగా సందేహ పడుతూ—స్త్రీ భర్తను తప్ప మరొకరిని కన్నెత్తి చూడరాదని కళ్ళల్లో వత్తులు పెట్టుకూర్చొంటే దాంపత్యం తియ్యగా వుండదు...చేదుగా వుంటుంది... మీరు డాక్టరు కాబోతున్నారు...మీరు ఆడవాళ్ళకు వైద్యం చేయకూడదని నేనంటే మీ మనస్సెంత బాధపడుతుందో ఆలోచించండి" అని కోపంగా అనేసి గబగబా కిందకు దిగి వచ్చేసింది సరోజ.

సత్యం యీ మాటలు విని స్తంభించిపోయాడు. ఆమె యింత పెంకితనంగా తనకు ఎదురు సమాధానం చెబుతుందని ఎన్నడూ అనుకోలేదు. ఇంతవరకు సరోజ తనకు అగ్నిసాక్షిగా భార్య కాకపోయినా 'తన భార్య'అనే పద్ధతిలోనే సంచరించాడు సత్యం. ఈ మాటలు తనని తలక్రిందు చేశాయి. "ఆడదానికి యింత అహంకారమా?" అనుకొన్నాడు. అదే సమయంలో ఆమె కొక గుణపాఠంకూడా నేర్పాలని తీర్మానించుకొన్నాడు సత్యం.

సత్యం దగ్గరినుంచి రాగానే ఏడుస్తూ తండ్రితో జరిగిందంతా చెప్పి "నాన్నా. అమ్మకు మేనల్లుడంటే పంచప్రాణాలు నేను చెప్పేది కూడ వినిపించుకోదు. ఇటువంటి సందేహప్రాణితో నేను సుఖంగా ఎల్లా వుండగలను నాన్నా? ఏమైనా సరే యీ సంబంధం నాకక్కర్లేదు" అంది సరోజ.

ఆమెను ఓదార్చి "నేనంతా కనుక్కొంటానమ్మా. ఆలోచించి మరీచేస్తాను. నువ్వు అనవసరంగా బెంగపెట్టుకోకు" అన్నారు.

రోజులు గడచిపోయాయి. సరోజ ఇంటర్మీడియేట్ ప్యాసయింది. సత్యం డాక్టరయాడు. వారిద్దరి వివాహానికి ముహూర్తము నిశ్చయమయింది.

"నాన్నా నేను చెప్పినది ఆనాడే మర్చిపోయారా?" అంది సరోజ.

"ఈ స్వల్పవిషయానికి యింతబాధపడతావెందుకు తల్లీ! అప్పట్లో మీ వివాహం అయే వరకు మీరు మాట్లాడుకోకూడదని అడ్డుపెట్టాము. తనే, తన భార్యతో మాట్లాడటానికి వీలులేనప్పుడు మరొకరు మాట్లాడుతూండటం చూడటంవల్ల కలిగిన జుగుప్స అతనిని అల్లా మాట్లాడించింది. అంతేకాని అతనికి నీమీద ఏవిధమైన సందేహమూ లేదు. మీరిద్దరూ సుఖంగా వుంటారు. అప్పుడు ఈ నాన్నను తల్చుకొంటావు" అన్నారు సరోజ తండ్రి.

సరోజ ఇంక మాట్లాడలేదు. కాని తండ్రి చెప్పినది కూడా కొంతవరకూ నిజమేనని

గ్రహించింది. రెండు సందిగ్ధభావాల మధ్య బరువైన మనస్సుతో పెండ్లి పీటలమీద కూర్చొంది సరోజ. వివాహమయింది. సరోజ సత్యం భార్య అనే "అఫీషియల్" ముద్ర పడిపోయింది—

ఆరాత్రి—

ఇదివరలో సత్యంలో చెలరేగిన అగ్ని జ్వాల అణగలేదు! నానాటికీ పెరుగుతూ వచ్చింది—ఆమె అహంభావాన్ని అణగగొట్టితీరాలనే పట్టుదల అతనిలో తీవ్రరూపం దాల్చింది!

నూతన శోభలతో, గాజుల గలగలలతో గదిలో కాలు పెట్టింది సరోజ. చూసి మాట్లాడకూరుకున్నాడు సత్యం.

కొంచెంసేపయాక—

'ఎందుకొచ్చావ్' అన్నాడు సత్యం.

'అడ్డు తీరిపోయిందిగా' అంది సరోజ.

'అయితే'

'పెళ్ళంటూ అయాక భార్య భర్తదగ్గరకు వెళ్ళటం సహజమేగా...!' సౌమ్యంగానే జవాబిచ్చింది సరోజ

'అదే ఎందుకని...?'

'సంతోషంగా గడపటానికి ...కబుర్లు చెప్పుకోటానికి..."

'నేను జీవితసఖుడితో నీకేం కబుర్లు?'

'ఎవరలా అన్నారు?'

'మీ నాన్నగారిదగ్గర మొరపెట్టుకొన్నావ్ లేవటే!'

'.........'

సరోజ యింక భరించలేకపోయింది. కోపం వచ్చింది. వెనకటి సంగతులు యింకా అతను మర్చిపోలేదని గ్రహించింది. అంతే యింక మాట్లాడలేదు. సత్యం అసలే కలగ చేసుకోలేదు ... తనంతట తను వచ్చి పలకరించేవరకు మాట్లాడకూడదని నిశ్చయించుకొంది సరోజ మూడురాత్రిళ్ళూ మౌనంగానే గడిచిపోయాయి.

సత్యం వూరికి వెళ్ళిపోయాడు. కాని సరోజను తీసికెళ్ళలేదు. సతీపతుల మధ్య అన్యోన్యత చెడిందని తెలియటానికి పెద్దలకి ఎంతో సేపు పట్టలేదు. రెండు కుటుంబాలలోనూ శాంతి నశించింది. ఎంతో సంతోషంతో, ఎన్నో ఆశలతో యీ వివాహాన్ని చేశారు. కాని వారి ఆశలన్నీ నేలకూలిపోయాయి. అందరికి సరోజమీదే కోపం వచ్చింది. రెండు కుటుంబాలలోను రభరవలు బయలుదేరాయి. చివరకి మిగిలింది—వారిద్దరి మనస్సులలోనూ పట్టుదలమాత్రమే.

ఉగాది పండుగ వచ్చింది. పండక్కి తను అత్తవారింటికి రానని, పండగమర్యాద లేమీ తనకు అక్కర్లేదని ఖచ్చితంగా చెప్పాడు సత్యం. తల్లితండ్రులు నచ్చచెప్పచూశారు కాని తను పట్టిన కుందేలుకు మూడేకాళ్ళన్నట్లు తన అభిప్రాయం మార్చుకోలేదు సత్యం.

కాలక్రమేణా పరిస్థితులు సర్దుకొంటా యని ఆశించిన సరోజ యీవార్తతో మరింత క్రుంగిపోయింది.

"సరే ఏం చేస్తాం! అతను రాకపోతే దీన్నే అక్కడికి తీసుకెళ్ళు" అంది సరోజ తల్లి, యీ మాట చెప్పి పోవటానికి వచ్చిన అన్నగారితో.

"ఎందుకమ్మా యీ రాయబారాలు? ఆయన ఏవిధంగా పగసాధించదల్చుకొన్నాడో సాధించనీ! నేను అక్కడికి వెళ్ళనక్కర్లేదు. ప్రపంచం రేపు తెలుసుకోబోయేది యివాళే తెలుసుకొంటుంది" అంది కోపంగా సరోజ.

"అల్లా అనకూడదమ్మా సరోజా! ఆడదంటే కుటుంబానికి ఒక జ్యోతిలాంటిది. కుటుంబానికి గౌరవ మర్యాదలు తెచ్చేది ఆడది. నువ్వు యీ విధంగా పెంకితనంగా మాట్లాడటం ఏం బాగాలేదు. మన కుటుంబంయొక్క గౌరవ మర్యాదలు కాపాడటం నీ విధి నువ్వు అక్కడికి వెళ్ళక తప్పదు. స్త్రీకి వివాహమయిన తరువాత భర్తే సర్వస్వము. నువ్వు చదువుకొన్నదానివి. ఆలోచించకూడదు' అని నచ్చచెప్పింది తల్లి.

తల్లి మాటలలోని అంతరార్థము ఆమెకు అర్థంకాలేదు. శిలా విగ్రహంలా అల్లాగే కూర్చొంది సరోజ.

'యీ పెంకితనం కూడదమ్మా నీకు: నీ యీడు పిల్లలందరూ సుఖంగా కాపరాలు చేసుకోవటం లేదా? నువ్వు మాత్రము అన్నారు తండ్రి.

'అవును నాన్నా! అందుకని...' గబుక్కున తండ్రి కన్నీళ్ళు చూసి యింక మాట్లాడలేకపోయింది సరోజ.

కొన్ని క్షణాలతరువాత - ఒక నిశ్చయానికి వచ్చినట్లు లేచి నిల్చుని—

"మామయ్యా! ప్రయాణమవండి నేను వస్తాను. ఎల్లా అయినా అక్కడ వుండవలసినదానినే కదూ? అందుకు ఆయన నన్ను అక్కుపెటలేరు...' ఇంక మాట్లాడలేక లోపలికి వెళ్ళిపోయింది సరోజ—

పెద్దల ఆశారేఖలు చిగిరించాయి. అంతా ఆరోజే బయలుదేరారు. ఉగాది యింకా మూడురోజులుండగానే అందరు సరోజ అత్తవారిపూరు చేరారు సత్యం అందరితోనూ చాలా సహజంగానే మాట్లాడాడు. కాని సరోజవైపు కన్నెత్తికూడా చూడలేదు! తనభార్య అక్కడ లేనట్టే సంచరించాడు.

ఆ మర్నాడు ఉగాది. ఆ సాయంత్రం తన కేదో అర్జంటు కేసుందని వెళ్ళిపోయాడు సత్యం. డాక్టరు ఉద్యోగమే యింత అని ఎవళ్ళూ ఏమీ అనలేకపోయారు. నిజంగానే ఒక కేసు పరీక్షించటానికి వెళ్ళాలి సత్యం. కాని అందుకు ఇంకా చాలా వ్యవధి వుంది. ఇంట్లో వుండటానికి మనస్కరించక దారిలో తన స్నేహితుడింటికి వెళ్ళి కొంచెం కాలక్షేపంచేసి కేసు చూడటానికి వెళ్ళాలనుకొన్నాడు. అప్పటికి సుమారు రాత్రి 8 గంటలు దాటింది. స్నేహితుడింటికి వెళ్ళి తలుపుతట్టాడు సత్యం. స్నేహితుడు మురళి తలుపుతీసి, సత్యాన్ని చూసి ఆశ్చర్యపోయాడు.

"ఇదేమిట్రా ఈ వేళప్పుడొచ్చావ్."

"ఆ!...ఏం లేదు. సుబ్బారావుగారి భార్యకు ఇంజక్షన్ ఇచ్చిపోదామని."

"ఈ సమయంలోనా?"

"అంతే"

"ఏం లేదు. ఆమె భర్త చాలా అనుమానం మనిషి."

"అందుకని ఆమెని చంపేయటమేనా?"

"నీకు తెలీదు సత్యం. ఆమెభర్త తనని పెట్టే బాధలకి ఆమె చావునే కోరుకొంటోంది."

"బలే సైకాలజిస్టువిరా నువ్వు!" అంటూ హేళనగా నవ్వాడు సత్యం.

"సత్యం! తొందరపడుతున్నావ్! భర్త భార్యను తిట్టినా కొట్టినా కూడా అంత బాధపడదు. కాని భర్త తనని అనుమానిస్తున్నాడని తెలిసినప్పుడు—తను ఎంత బాధ పడుతుందో చెప్పలేం. నువ్వు డాక్టరువి. చిన్న, పెద్దా, స్త్రీ, పురుషులు—అందరికీ వైద్యం చేయటం నీ విధ్యుక్తధర్మం. కాని వయస్సులోవున్న స్త్రీలకు చికిత్స చేయటానికి వెళ్ళేటప్పుడూ, వయస్సులో వున్న స్త్రీలు వున్న యిళ్ళకి వెళ్ళేటప్పుడూ కొంచెం ముందు వెనుకలు ఆలోచించికొని, మరీ వెళ్ళు. ఆపదలో చిక్కుకుంటావు. ఇంతకన్నా, నీ శ్రేయస్సుకోరే నీ యీ స్నేహితుడు చెప్పవలసింది ఏమీ లేదు'

(48- వ పేజీ చూడండి)



(బ్రాంచీలు: హైదరాబాదు & విజయవాడ

లేకపోలేను."

"ఇదిగో, మూడోసారి నిన్నడుగుతున్నా. ఈగదిలోకి నువ్వు రావలసినపనేమొచ్చింది?"

మావాడు నిజానికి చాలా కంగారే పడ్డాడు. ఏం చెప్పాలో తోచక కళ్లుమూసుకున్నాడు. అయితే అప్రయత్నంగా మావాడి నోట్లోంచి ఒక ప్రశ్న హఠాత్తుగా బైటికొచ్చింది'

"భీమారావుగారూ, మీరు రిటైర్డు మిలిటరీ ఆఫీసర్ కదూ?"

"అవును - లెఫ్టినెంట్ కర్నల్‌ని."

"మీరు ఉద్యోగధర్మంలో చాలాదేశాలు తిరిగారు కదూ?"

"అవును-అయితే?"

"దయచేసి ఒక్క విషయం సెలవిస్తారా? ఆ విధంగా దేశదేశాలు తిరిగే సందర్భంలో మీరొక విషయం తెలుసుకునే ఉంటారు, ప్రేమ అనేది ప్రపంచమంతా వ్యాపించి ఉందనే దారుణ సత్యాన్ని గూర్చే మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను. ప్రేమ అనే దానికి దేశకాలాలతోటీ, జాతిమతాలతోటీ, వాతావరణంతోటీ ఎట్టి సంబంధం లేదన్న విషయం మీరు గుర్తించే ఉంటారు. జీవజాలమంతా ఆ ప్రేమయొక్క అద్భుతప్రభావానికి వశపడి ఉంటుందనే వాస్తవాన్ని మీరు గ్రహించే ఉంటారు.

"అడవి మనిషయేది నవనాగరికుడయేది, లక్షాధికారయేది భిక్షాధికారయేది ప్రతీవాడూ తన అర్ధాంగిని ఎన్నుకోడంలో అతి శ్రద్ధ వహిస్తాడన్న విషయం మీరు కనిపెట్టే ఉంటారు. అటువంటి పరిస్థితిలో మరి నాబోటి కిశోర రచయిత మాత్రం తన జన్మహక్కుని సాధించబూనడంలో తప్పేముంది చెప్పండి. మిమ్మల్ని సూటిగా అడుగుతున్నాను."

★

(మిగతా పైవారం)

## జుగుప్స

(15వ పేజీ తరువాయి)

అన్నాడు మురళి.

"వండర్‌ఫుల్! ట్రెమెండస్! ఒరేయ్ మురళీ! నిన్ను వెంటనే ఆంధ్రా యూనివర్సిటీ "సైకాలజీ ప్రొఫెసర్"గా వేయమని రేపే రిజిష్ట్రారుకు రాస్తాను" - అంటూ నవ్వుతూ బయలుదేరాడు.

తొమ్మిది గంటలు దాటింది—

"అనుభవమైతే గాని అర్థము కాదోయ్ బ్రదర్! ఏదో ఒకరోజు నువ్వు నన్ను క్షమార్పణ కోరవలసి వస్తుంది" అన్నాడు మురళి.

ఆ యింటికి వెళ్లాడు— గేటు తీసుకొని లోపలికి వెళ్లాడు. తలుపు తట్టాడు. సమాధానము రాలేదు. కిటికీలోనుంచి మిణుకు మిణుకు మంటున్న దీపం కన్పించింది. కిటికీలోనుంచి తొంగిచూసేసరికి ఆమె కిటికీ దగరగా తూలిపోతూ వచ్చి, తన్ను చూసి ఆశ్చర్యపోయింది—

'డాక్టర్ !'—

"అవును నేనే! మీకు యింజక్షన్ ఇచ్చి వెళ్దామని వచ్చాను. తలుపు తీయండి.

"వద్దు డాక్టర్! నాకు యింజక్షన్ వద్దు, వెళ్లిపొండి. ఆయన ఇంట్లోలేరు. ఆయన, ఈ సమయంలో మిమ్మల్ని యిక్కడ చూస్తే చాలా ప్రమాదం. మీకు ఎంతయినా పుణ్యముంటుంది. దయచేసి వెంటనే వెళ్లిపొండి" అని నమస్కరించింది.

సత్యం ఆమెను నిశ్చలంగా చూశాడు. ఏడ్చి ఏడ్చి ముఖమంతా కందిపోయింది. చంపలమీద కన్నీటి చారలు అస్పష్టముగా కనిపించాయి. భయంతో బెదిరి వణికిపోతుంది. ఆమె ఆ ఆకారం సత్యానికి మతిపోగొట్టింది. వెనక్కి తిరిగాడు—

అంతవరకు ఎక్కడికో వెళ్ళిన సుబ్బారావుగారు ఎదురుపడ్డారు—!

"ఓ!...డాక్...ర్! ఎక్కడికి వచ్చారు?" తన కోపమంతా కక్కేశాడు సుబ్బారావుగారు.

"మీ భార్యస్థితి సాయంత్రం చాలా ప్రమాదస్థితిలో వుందిట కాదా? అందుకని మళ్లీ యింకో యింజక్షన్ ఇచ్చి వెళ్దామని వచ్చాను."

"అందుకని ముందుగా చెప్పకుండా రావటం మీ తరహాకాబోలు-అందులోనూ రాత్రిళ్లు..." ఆయన కోపం తగ్గలేదు—

సత్యానికి పరిస్థితి అర్థమయింది. స్నేహితుని అభిప్రాయమూ, కిటికీలోనుంచి ఆమె మాట్లాడిన రెండుక్షణాల మాటలు—సుబ్బారావుగారి యీ కోపం—అంతా ఒక్కసారి సినిమారీలులా తిరిగింది సత్యం మనస్సులో.

"క్షమించాలి! తెల్లవారితే పండగ! నా వివాహం జరిగినతర్వాత యిదే మొదటి పండుగ. ఇంట్లో పనివుండటంవల్ల ముందుగానే తెలియపర్చటానికి వీల్లేకపోయింది. తీరావచ్చి చూసేసరికి తాళంవేసివుంది. వెళ్లిపోతున్నాను. ఇంతలోకే మీరూ వచ్చారు. ఇవాళ మీ భార్యవున్నస్థితికి ఆమె కదలకూడదని చెప్పానే! ఎక్కడికి తీసుకెళ్లారు? ఆస్పత్రికా?" అన్నాడు సత్యం ఆమెను చూడనట్లుగా.

అప్పటికి ఆయనగారు ఓవిధంగా శాంతించాడు. తలుపుతీశాడు. ఇంకేమి అడగలేదు. మాట్లాడకుండా యింజక్షన్ చేసి యింటిదారి పట్టాడు సత్యం. తన మనస్సు స్తిమితంగా లేదు. భార్య లోపలవుండగా తలుపు తాళం వేసి భర్త బయటకు వెళ్లాడు. ఈ మాటే దారిలో అనేకసార్లు అనుకొన్నాడు. లతతో మురళి చెప్పినమాటలు—ఆమె ఆవేదన—ఆమెభర్త కోపం—ఇవే ప్రత్యక్షమయాయి అతని ఎదురుగా. తన దాంపత్యాన్ని వారి దాంపత్యంతో పోల్చి చూసుకొన్నాడు సత్యం—అతని గుండె చెరువయిపోయింది—ఇంటికి చేరేవరకు అతనికి మతిలేదు. ఎలాగో యిల్లుచేరాడు.

తిన్నగామేడమీదకువెళ్లాడు. తన గదిలో లైటువేసి చూసేసరికి మంచంమీదనుం[illegible] లేచినది ఎవరో తెలుసుకోవటానికి ఆ లేసేపు పట్టలేదు. "మీతో ఒకటి మాట్లాడాలి!" అంది సరోజ ఏడుస్తూ! అప్పటి సరోజ రూపానికి—యిందాక తను యింజక్షన్ చేయటానికి వెళ్ళిన ఆమె రూపానికి ఏమి తేడా కన్పించలేదు సత్యానికి. "ఇటువంటి భర్తతో జీవించేకంటే మరణమే మే"లని ఆమెకుమల్లే యీ సరోజ కూడా భావిస్తోందా? ఇంక తను భరించలేకపోయాడు - తన కన్నీళ్ళ మధ్య సత్యం ముఖభావాల్ని గ్రహించలేకపోయింది సరోజ— అతని స్పర్శ మాత్రం గ్రహించగలిగింది - అల్లాగే అతని చేతులలో వాలిపోయింది-ఇద్దరి నో[illegible] నుంచీ ఒక్కమాటకూడా పెగల్లేదు—

కింద, భోజనం వడ్డించటానికి సత్యం కోసం ఎదురుచూస్తోంది అతని తల్లి. కొంతసేపటికి సత్యం వచ్చి కంచంముందు కూర్చొన్నాడు - తల్లి వడ్డించబోయింది - 'నువ్వుండమ్మా! అదొస్తుంది' అన్నాడు సత్యం.

అందరూ సత్యంవైపు చాలా ఆశ్చర్యంగా చూశారు. ఇన్నాళ్ళనుంచీ లేని అప్యాయత అకస్మాత్తుగా యీ అర్థరాత్రి ఎల్లా పుట్టిందా? అని— కాని - సత్యం మనస్సు ఎంత మారిందో వాళ్ళకం కాలేదు—"మీరుండండి అత్తయ్యా! నే వడ్డిస్తాను" అంటూ వచ్చింది సరోజ.

భోజనానంతరం సతీపతులు పడకగదిని చేరారు. లోపల ఏం మాట్లాడుకొంటున్నారో తెలియకపోయినా, యిద్దరూ లోపలికి వెళ్ళటం చూసి, సంతోషించారు అంతా. ఇన్నాళ్ళకేనా భగవంతుడు వాళ్లను కలిపాడుకదా అని—

"చివరకి నేనేకదూ నెగ్గాను" అన్నాడు సత్యం.

"అవునవును. ఇంకా చెప్తారు. నేనే అంత పిచ్చిదాన్ని పాపం! ఎల్లా అయినా మీరు నా పాశాన్నించి తప్పించుకోలేకపోయారు. నేనే నెగాను" అంది సరోజ.

"ఉత్తడబాయింపు. నేనే నెగ్గాను"

"ఉహూ! నేనే"

"సరి సరి - పడుకో - మళ్ళీ తెల్లారకట్టే లేపేస్తారు - తలంటుకోవటానికి"

"మీరు ఓడిపో............" అంటూ మించి మాట్లాడటానికి వీలులేకుండా ఆమె పెదవులను తన పెదవులతో మూసివేశాడు సత్యం.

★